## భూ రీ-సర్వేను వందశాతం పారదర్శకంగా నిర్వహిస్తున్నాం...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సంబంధిత రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ
- భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు
- సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయం లో బేతుపల్లి భూ రీ-సర్వే ప్రక్రియను ఎమ్మెల్యే కు వివరించిన జిల్లా కలెక్టర్



**సత్తుపల్లి జూలై23(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీ–సర్వే కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 24 | జులై | 2026 | పేజీలు : 8

- సింగరేణితో తెలంగాణ ప్రజలది భావోద్వేగ బంధం
- ప్రైవేటు పోటీని తట్టుకునేలా ఉత్పత్తి వ్యయం తగ్గించాలి
- సత్తుపల్లి ఓసి లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయి పరిశీలన

# తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**సత్తుపల్లి జూలై23 (ప్రజాజ్యోతి)** పోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణకు ఆత్మలాంటిది.. కార్మికులు, ప్రజలతో 130 ఏళ్ల చరిత్రకలిగిన సింగరేణితో భావోద్వేగ అనుబంధం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు లాభదాయకంగా అందించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గురువారం సత్తుపల్లిలోని సింగరేణి ఒపెన్ కాస్ట్ బొగ్గుగనిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. గనిలో బొగ్గు లభ్యత, పరిమాణం, బొగ్గు క్వాలిటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటుగా ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్ కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మిగతా 2 లో...

## తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది. వేగంగా నీటి తరలింపు భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు. క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలన గురువారం ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు. నీటి ఎద్దడికి తావులేకుండా జాగ్రత్తలు ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా

మిగతా 2 లో...

## కల్లూరులో గంజాయి ముఠా గుట్టురట్టు

- రూ.11.55 లక్షల విలువైన 23.100 కేజీల గంజాయి స్వాధీనం
- ఐదుగురు అక్రమ గంజాయి వ్యాపారులు రవాణా దారులు అరెస్ట్



**కల్లూరు, జులై 23 : ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణ శివారులో అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను కల్లూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11.55 లక్షల విలువైన 23.100 కిలోల ఎండు గంజాయి ఒక ఆటో రిక్షా, రెండు ద్విచక్ర వాహనాలు ఐదు మొబైల్ ఫోన్లు, రూ. 5 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ వెల్లడించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై డి. హరిత సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం కల్లూరు పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కాశ్మీరా శివాలయం సమీపంలోని ఖాళీ ప్రాంగణంలో ఆటో, బైక్ ల వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను గుర్తించారు. పోలీసులు చేరుకోగానే

మిగతా 2 లో...

## సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యలను పరిష్కరించండి

- ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి జూలై23(ప్రజాజ్యోతి)** సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యల గురించి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. సురేష్ నారాయణ్ ఈరోజు కిష్టారం గ్రామంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ని కలిసి, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల కొరత, నర్సింగ్ సిబ్బంది అవసరం, పారిశుధ్య కార్మికుల నియామకం, అత్యవసర వైద్య పరికరాల

మిగతా 2 లో...

## త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ



(మొదటి పేజీ తరువాయి...)

నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు ఊరట ఎల్ నినో ముప్పు పొంచి ఉన్నవేళ, సాగర్ మెయిన్ బ్రాంచ్ ద్వారా గోదావరి జలాలు వైరా చెరువుకు చేరుతుండటంతో ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట లభించినట్లయింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి,ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో గంజాయి ముఠా గుట్టురట్టు



(మొదటి పేజీ తరువాయి...)

వారు పరారయ్యేందుకు ప్రయత్నించగా ఐదుగురునీ అదుపులో తీసుకున్నారు. మరో ఇద్దరు ద్విచక్ర వాహనాలను వదిలేసి పరారయ్యారు. పట్టుబడిన వారి ఆటోలో తనిఖీ చేయగా 12 ప్యాకెట్లలో 23.100 కిలోల ఎండు గంజాయి లభించింది. తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు సమక్షంలో జి పి ఓ లు నరసింహా రావు, రామకృష్ణ లతో పంచనామా నిర్వహించి గంజాయి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు మహమ్మద్ అన్వర్ ఒడిశాలోని మల్కా నగరి నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు, అనంతరం హైదరాబాదుకు చెందిన వ్యక్తులకు పెద్ద ఎత్తున సరఫరా చేస్తున్నట్లు వెల్లడయింది. పోలీసుల నిఘా పెరగడంతో తన బంధువులను కూడా ఈ వ్యాపారంలో భాగస్వాములుగా చేర్చుకున్నట్లు తేలింది. కల్లూరు లో నిల్వ ఉంచిన గంజాయిని హైదరాబాదుకు తరలించే సమయంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మహమ్మద్ అన్వర్, షేక్ ముజాహిద్ పాష, మహమ్మద్ వజీర్ ఖాన్, దేవరం రాకేష్ అలియాస్ రాఖి, మహమ్మద్ ఆదిల్ ను అరెస్టు చేయగా, రాజు, కార్తీక్ అనే ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును చేదించడం లో ప్రతిభ కనబరిచిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య, కల్లూరు ఎస్ ఐ డి. హరిత, పోలీస్ సిబ్బంది హెచ్ సి. నరసింహారావు, కానిస్టేబుల్ రంగారావు, రఫీ, విజయ్ కాంత్, డ్రైవర్ ఏ. ప్రసాదు లను ఏసిపి అభినందించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా నిల్వ విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి వివరాల గోప్యంగా ఉంచి తగిన పారితోషకం అందజేస్తామని హెచ్చరించారు.

## సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యల పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి...)

కొనుగోలు తదితర అంశాలను ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఈ వినతిపత్రాన్ని అందజేసి, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పన, వైద్య పరికరాల సమీకరణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి..

(మొదటి పేజీ తరువాయి...)

మల్లు మీడియాతో మాట్లాడుతూ మైనింగ్ నిర్వహణలో పాటిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యక్షంగా చూడటానికే క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఓవర్ బర్డెన్ అనేది మైనింగ్ లో బయటకు తీసే మట్టి, రాతి వ్యర్థం. బొగ్గు అనేది సింగరేణికి ప్రధాన రాబడి తెచ్చే అత్యంత విలువైన వనరుగా ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు ఓబి తీసినా, బొగ్గు తీసినా వాల్యూమ్ ప్రకారమే బిల్లులు వస్తాయి కాబట్టి వారి దృష్టిలో రెండూ ఒక్కటే అనిపించవచ్చని, సింగరేణి యాజమాన్యానికి మాత్రం ఓవర్ బర్డెన్, బొగ్గు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా స్పష్టంగా తెలిసి ఉండాలన్నారు. ఫేస్ వద్ద బ్లాస్టింగ్ జరిపి, లోడింగ్ చేసే సమయంలో బొగ్గులో ఓవర్ బర్డెన్ మట్టి, రాళ్ళు కలవకుండా చూడాలన్నారు. ప్రతీ షావల్ దగ్గర, ప్రతీ లోడింగ్ పాయింట్ దగ్గర మన అధికారులు ఉండి కంటిన్యూయస్ మానిటరింగ్ చేయాలన్నారు. నాణ్యత లేని బొగ్గును రవాణా చేయడం వల్ల అనవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరగడమే కాకుండా, థర్మల్ పవర్ ప్లాంట్లలో ప్రొడక్షన్ తగ్గిపోయి ట్రిప్ అవుతాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన బొగ్గును మాత్రమే జెన్‌కోకు ఇతర కస్టమర్లకు సరఫరా చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఒకప్పుడు బొగ్గు రంగంలో ఏకఛత్రాధిపత్యం ఉండేదని, ఈ రోజు పరిస్థితి మారిందని అన్నారు. మార్కెట్ లో ప్రైవేటు సంస్థలు పోటీకి వస్తున్నాయని, విదేశాల నుంచి 'ఇంపోర్టెడ్ కోల్' వస్తోందన్నారు. ఈ కాంపిటీటివ్ మార్కెట్ లో సింగరేణి నిలబడాలంటే అత్యంత నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. అంతేకాక బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడం ముఖ్యమని తెలిపారు. గత పదేళ్ల కాలంలో కొత్త కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల చాలా అవకాశాలను కోల్పోయామని డిప్యూటీ సీఎం అన్నారు. ఒక కోల్ బ్లాక్ వేలం లో దక్కించుకుని, అక్కడ భూసేకరణ, అటవీ అనుమతులు సాధించి మైనింగ్ ప్రారంభించడా



నికి కనీసం 7 నుంచి 8 ఏళ్ల సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కనీసం 10 ఏళ్ల ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరుగుతుంది? దానికి ఎంత బొగ్గు అవసరం? అనేదానిపై సింగరేణి యాజమాన్యం – జెన్ కో యాజమాన్యం కలిసి కూర్చుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక తాడిచర్ల–2, నైని వంటి బ్లాక్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఫారెస్ట్ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించామని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా జరిగే నూతన కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ప్రపంచం మొత్తం ఈ రోజు గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తోంది. సింగరేణి కూడా కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సోలార్ ఎనర్జీ రంగంలోకి వేగంగా అడుగులు వేయాలన్నారు. భవిష్యత్తులో థర్మల్ పవర్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీ వాడకం పెరుగుతుందని అన్నా రు. దీనికి అనుగుణంగా సింగరేణి సోలార్ పవర్ ఉత్పత్తిపై మరింత దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. మైనింగ్ రంగంలో సింగరేణి సంస్థకున్న అపారమైన అనుభవం, నిపుణులైన సాంకేతిక శక్తి కేవలం బొగ్గుకే పరిమితం కాకూడదన్నారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీకి అవసరమైన క్రిటికల్ మినరల్స్, రేర్



ఎర్త్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ ప్రక్రియలోకి సింగరేణి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణిని కాపాడుకుంటూ, లాభాల బాట పట్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలైనా అందించడానికి సిద్ధంగా ఉందని డిప్యూటి సీఎం అన్నారు. అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు సమన్వయంతో పనిచేసి సింగరేణి ప్రభను మరింతగా వెలిగించాలని డిప్యూటీ సీఎం అన్నారు. అనంతరం కిష్టారం లో నిర్మించిన క్వార్టర్లను డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సింగరేణి డైరెక్టర్లు ఎల్. వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, యం. తిరుమల రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేను వందశాతం పారదర్శకంగా నిర్వహిస్తున్నాం...

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి మండల సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా బేతుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ–సర్వే వివరాలను కంప్యూటర్ లో చేసే డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో భూ సర్వే ప్రక్రియ, సేకరించిన సమాచారాన్ని డిజిటల్ రికార్డుల్లో నమోదు చేస్తున్న తీరును క్షుణ్ణంగా ఎమ్మెల్యేకు కలెక్టర్ వివరించారు. రోజుకు 10 బృందాలతో సూమరు 300 ఎకరాల భూ రీసర్వే చేస్తున్నామని, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రీ–సర్వేలో ప్రతి దశను నిబంధనలకు లోబడి, పూర్తి ఆధారాలతో నమోదు చేస్తున్నామని, సర్వే సమయంలో సేకరించిన ప్రతి వివరాన్ని భూ యజమానులు, రైతుల సమక్షంలో ధ్రువీకరించి, పంచనామ చేసిన సమాచారం, భూ హద్దులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ–సర్వేతో భూముల హద్దులు శాస్త్రీయంగా నిర్ధారించబడి, భూ రికార్డులు నవీకరించబడతాయని అన్నారు. రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రావడంతో పాటు వంద శాతం భూ వివాదాల పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. ప్రతి భూ రీ–సర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలు సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను పూర్తి చేస్తున్నామని తెలిపారు.

భూ సర్వే పూర్తయిన వెంటనే రైతు సమక్షంలోనే కొలతల వివరాలను వివరిస్తూ అవసరమైతే రైతు అభ్యర్థన మేరకు మరోసారి కొలతలు తీసి సందేహాలను నివృత్తి చేస్తున్నామని, రైతుకు వచ్చిన విస్తీర్ణాన్ని స్పష్టంగా తెలియజేసి, అతని అంగీకారంతో సంతకం తీసుకుంటున్నామని అన్నారు. ఇలా పారదర్శకంగా వ్యవహరిస్తూన్నాం కాబట్టి రీ–సర్వేపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి

- కట్టుకాచారం క్లస్టర్ అధికారి బి. శిరీష



**నేలకొండపల్లి, జులై 23: జులై 23 ప్రజా జ్యోతి :** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కట్టుకాసారం క్లస్టర్ అధికారి బి. శిరీష సూచించారు. గురువారం నేలకొండపల్లి మండలంలోని కట్టుకాసారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సైదయ్య అధ్యక్షతన వర్షాభావ పరిస్థితులు,ప్రత్యామ్నాయ పంటలు అనే అంశంపై గ్రామ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వరి, మొక్కజొన్న, మిరప వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బదులుగా కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు, వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించవచ్చని తెలిపారు. రైతులు వరి సాగు చేసి నష్టపోవద్దన్నారు.

## ప్రతీ రోజు విద్యార్థికి గంట నేర్చుకోవటం అలవాటు చేయాలి

- విద్యార్థుల లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి.
- జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్.



**నేలకొండపల్లి, జులై 23 ప్రజా జ్యోతి:** ప్రతీ విద్యార్థి రోజుకు 1 గంట నేర్చుకోవటం అలవాటు చేసుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమం ను యంఈవో చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ మాట్లాడారు...ఎఫ్ఎల్ఎన్ కోసం రోజుకు తప్పనిసరిగా ఒక గంట రిమీడియేషన్ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు ప్రతీ రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు తప్పకుండా విద్యార్థులకు అలవాటులు నేర్చుకోవాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులకోసం ప్రత్యేక బోధన ద్వారా వారిలో ప్రతిభ చూపే విధంగా లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. మూల్యాంకనం, బోధన, అభ్యాసం, ఫీడ్బ్యాక్, నేర్చుకున్న దానిని నిర్ధారించటం వంటి కార్యక్రమాలకు సమయం కేటాయించాలని సూచించారు. ప్రభుత్వం లక్ష్యం ను నేరవేర్చేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ రోజు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఆర్పీఎస్ మాధవ్, 'స్వామి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, టి.వెంగళరావు, తొర్తి సురేష్,మారగాని సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లన్నగర్ గ్రామంలో 20 ఏళ్ల నిరీక్షణకు తెర రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

**కొణిజర్ల జులై 23:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి పంచాయతీ ఎల్లన్నగర్ గ్రామంలో గత 20 సంవత్సరాలుగా సీసీ రోడ్లు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో బురద, వేసవిలో దుమ్ముతో నిత్యం అవస్థలు పడుతున్న ప్రజల సమస్యను గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి – నరసింహారావు గుర్తించి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజల సమస్యను వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఎల్లన్నగర్ గ్రామానికి రూ.15 లక్షల విలువైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంజూరు చేశారు. మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి –నరసింహారావు, ఉప సర్పంచ్ యుగంధర్, వార్డు సభ్యులుమహమ్మద్ సైదల్లి, లాల్ సింగ్, గ్రామ పెద్దలు సోములు మరియు గ్రామస్తులు పాల్గొని పనులను పరిశీలించారు. గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేసి ప్రజల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌కు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ముదిగొండ ఇన్చార్జ్ ఎంపీవో గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణకు సన్మానం



**ముదిగొండ జులై 23 (ప్రజా జ్యోతి )** ముదిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామకృష్ణ ముదిగొండ మండల ఎంపీఓ (ఎంపీవో )గా ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రామకృష్ణ ఇన్చార్జ్ ఎంపీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించడం సంతోషదాయకమని, మండలంలోని పంచాయతీల అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ఆయన శ్రమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా (ముదిగొండ మండల ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు),పునుగుల కోటేష్ యాదవ్ (బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు),కొమ్మూరి రమేష్ (మండల నాయకులు) అంతోటి శిరీష ఉదయ్ (ముదిగొండ బిఆర్ఎస్ యూత్ నాయకులు) ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలపై రైతులకు, ప్రజలకు అవగాహన సదస్సు



**ముదిగొండ జులై 23(ప్రజా జ్యోతి )** ఎల్‌నినో' ప్రభావం తీవ్రంగా ఉంది. గ్రామాలలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి, ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తోంది... గ్రామాల్లో రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, అధికారుల పర్యవేక్షణ అవసరం ఉంది. ముదిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్‌నినో' ప్రభావం పై ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడిన యంపిడివో విజయ మండలంలో ని ముదిగొండ, బాణపురం, గోకినేపల్లి, చిరుమర్రి, మాదాపురం గ్రామపంచాయతీ ల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో వర్షాభావం, ప్రత్యామ్నాయ పంటలు, పంటల రక్షణ, నీటి సంరక్షణ చర్యల పై రైతులకు, గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించిన ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో రామకృష్ణ, పశువు వైద్యులు అశోక్ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్, ఉపసర్పంచ్ పార్వతి, ఏఇఓ వాసంతి, జిపిఓ నరేష్ ఆయా శాఖల అధికారులు, గ్రామపంచాయతీ, సర్పంచ్ లు, కార్యదర్శులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో జులై 26న పోతు రాజు కు సత్కారం



**సత్తుపల్లి జులై23(ప్రజా జ్యోతి)** గత సంవత్సరం ఆవిష్కరణ జరిగిన నాన్నే నాహీరో'పుస్తక రచయిత ఆవుల పోతురాజు ఈనెల 26న హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో సత్కారం పొందనున్నారు. తెలుగు సాహితీ వనం సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సత్కారం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంస్థ బాల సాహిత్య విభాగంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవుల పుస్తకాలను బహుమతి ఎంపిక నిమిత్తం సేకరిస్తున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన బాల సాహిత్య రచనలలో ప్రథమ బహుమతికి వడ్డేపల్లి వెంకటేష్ ఎంపిక కాగా, ప్రోత్సాహక బహుమతికి ఆవుల పోతురాజు ఎంపికయ్యారు. పోతురాజు నేపథ్యం తెలుసుకుని, బహుమతికి ఎంపిక నిమిత్తం సేకరించిన పుస్తకాలలో రచయిత ప్రతిభా స్థాయిని గుర్తించి ఎంపిక చేసారు. రచనతో పాటు పోతురాజు కుటుంబ నేపథ్యం కూడా ప్రోత్సాహక బహుమతికి ఒక కారణమయింది. సంచార జాతుల కుటుంబానికి చెందిన ఆవుల పోతురాజు గుడారంలో నివసిస్తూ, చదువుతో పాటు తన రచనా వ్యాసంగాన్ని కొనసాగించడం తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణను స్పందింప చేసింది. ఆదివారం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ఎం.ఎల్.ఎస్.స్వీగ్దారెడ్డి సాహిత్య పురస్కారాన్ని తెలుగు సాహితీ వనం వార్షికోత్సవ వేడుక వేదికగా ఆవుల పోతురాజు అందుకోనున్నారు. నా ప్రతిభకు మెరుగులు దిద్ది ప్రోత్సహించారు. ఆవుల పోతురాజు. రవీంద్రభారతిలో బాల సాహిత్య సత్కారానికి వెళుతున్నాను. సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుని ప్రస్తుతం గంగారం సాయిస్ఫూర్తిలో ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్నాను. నాలోని రచనా ప్రతిభను గుర్తించిన తెలుగు మేడమ్ రమాదేవి కి, పుస్తక ప్రచురణ చేసిన "గార్లపాటి–బొల్లేపల్లి" ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ మధుసూదన రాజు లకు, పుస్తకాన్ని ఆవిష్కరించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే సోందు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని తెలిపినారు.

## కోర్టు తీర్పు రాకముందే రైతుల భూముల్లో బలవంతపు చర్యలు

- పోలీసుల అండతో పంటలను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం – సీపీఐ(ఎం)
- రఘునాథపాలెం యాపిల్ సెంటర్ వద్ద సర్వేను అడ్డుకున్న రైతులు

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** నాగపూర్–అమరావతి గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం కోసం రఘునాథపాలెం మండలంలో భూసేకరణకు అధికారులు చేసిన ప్రయత్నాన్ని రైతులు తీవ్రంగా ప్రతిఘటించారు. గురువారం రఘునాథపాలెం యాపిల్ సెంటర్ వద్ద నేషనల్ హైవే అధికారుల సర్వేను రైతులు అడ్డుకుని ఆందోళన చేపట్టారు. అనంతరం పోలీసుల భారీ బందోబస్తు మధ్య అధికారులు బుల్డోజర్లతో పంట పొలాల్లోకి ప్రవేశించి మొక్కలను తొలగిస్తూ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయగా, రైతులు, రైతు సంఘం, సీపీఎం నాయకులతో కలిసి అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి మాట్లాడుతూ, సారవంతమైన వ్యవసాయ భూములను నేషనల్ హైవే పేరుతో స్వాధీనం చేసుకోవద్దని రైతులు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. కేసు విచారణ పూర్తై ఈ నెల 28న తీర్పు రిజర్వులో ఉన్నప్పటికీ, కోర్టు తీర్పు వెలువడకముందే అధికారులు పోలీసుల అండతో భూసేకరణకు దిగడం చట్టవిరుద్ధమని విమర్శించారు. కోర్టు తీర్పు వెలువడే వరకు భూసేకరణకు సంబంధించిన అన్ని చర్యలను నిలిపివేసి, రైతుల హక్కులను గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్, ఎస్సై తేజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా, ఎమ్మార్వో శ్వేత, ఆర్ఐతో పాటు నేషనల్ హైవే అధికారులు భూసేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు తక్కెళ్లపాటి భద్రయ్య, నాగండ్ల శ్రీధర్, పాపినేని రామ నరసయ్య, కిషోర్ తదితర రైతులు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ అశోక రాణి

- మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి.



**నెలకొండపల్లి, జూలై 23 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో ఎంపిటిసి అరుణ కోటేశ్వరరావు దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ అశోక రాణి , ( రాధాకృష్ణమూర్తి ) హాజరై కోటేశ్వరరావు అరుణ దంపతులకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్య సీతయ్య నాయక్, భూక్య గోబ్రియా నాయక్, బుక్య వెంకటేష్ , గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు



**బోనకల్, జూలై 23 (ప్రజా జ్యోతి):** నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ కి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పంద చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జీకి పాల్పడిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యార్థులపై లాఠీచార్జి, విబిజి రాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక బోస్ బొమ్మ సెంటర్లో గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వి బి జి రాంజీ పథకం జీవోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మతతత్వవాదులతో నింపుతుందని విమర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కూడా మత రాజ్యాంగ గా మార్చేందుకు కేంద్రము బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం దేశ ప్రజలకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి పేద ప్రజలందరికీ ప్రతి సంవత్సరం ఉపాధి కల్పిస్తుండగా ఆ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకాన్ని తీసుకువచ్చి పేద ప్రజలకు ఉపాధి దూరం చేస్తుందని విమర్శించారు. ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలకు నిత్యం పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధించేంతవరకు వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికాతో చేసుకొన్న వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విత్తన, ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. విత్తన చట్టాలను అమెరికాకు అనుకూలంగా తీసుకోవడం వలన మనదేశంలోకి విచ్చలవిడిగా వాణిజ్య పంటలు దిగుమతి చేసుకునే విధంగా అమెరికాతో చేసుకున్న ఒప్పందం ఫలితంగా మన దేశ రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలతో దేశాన్ని విచ్చన్నం చేసేందుకు కుట్ర పందుతుందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును త్వరగతిన పూర్తి చేసి జిల్లా వ్యవసాయ భూములకు సాగునీరు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు దొప్ప కొరివి వీరభద్రం, బంధం శ్రీనివాసరావు, తుళ్లూరు రమేష్, నోముల పుల్లయ్య, చలమల అజయ్ కుమార్, గుగులోత్ నరేష్, పిక్కల సీతారాములు, బంధం వెంకటరాజ్యం, పెద్దపోలు కోటేశ్వరరావు, బొప్పాల రమేష్, కొమ్మినేని సీతారాములు, బోయినపల్లి వీరబాబు, షేక్ ఖాదర్ బాబా, మిర్యాల వెంకటకృష్ణ, చట్టు వీరబాబు, పెద్దపోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న బిజెపి

- ప్రశ్నిస్తే గాంధీ భవన్ పై దాడి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** దేశంలో ప్రస్తుతం నెలకొన్న నీట్ పరీక్ష అవకతవకలు, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం మరియు నిత్యావసర ధరల పెరుగుదలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ లక్షలాది విద్యార్థుల కష్టాన్ని, కలలను బిజెపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు. నీట్ లో జరిగిన అక్రమాలపై సరైన విచారణ చేయకుండా, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు.ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాల్లో కలిసిపోయిందని, యువత రోడ్లపైకి వస్తుంటే బిజెపి మాత్రం ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని అన్నారు. పెట్రోల్,డీజిల్, నిత్యావసర ధరలతో సామాన్యుడు బతకలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు.విద్య,వైద్యాన్ని కార్పొరేట్లకు అప్పగించి పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్న బిజెపి విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోన్న కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అదే విధంగా ఓట్ చోరి,సీటు చోరీకి నిదర్శనంగా మీనాక్షి నటరాజన్
నామినేషన్ తిరస్కరణ వంటి నిర్వాహకాలు నిర్వహిస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని అన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం దారుణమని అన్నారు.శాంతియుత మార్గంలో మోడీ ఇంటి వద్ద నిరసన చేస్తున్న లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనాయకులు రాహుల్ గాంధీ పై బీజేపీ గుండాలు దాడి చేసి గాయపరచారని ఇది ప్రజాస్వామ్యనికి మాయని మచ్చ గా నిలుస్తుందని అన్నారు. అంతే కాకుండా నీట్ విదార్థులకు న్యాయం చేయమని అడిగినందుకు బిజెపి నేతలు గాంధీ భవన్ పై దాడి చేయడం సిగ్గు మలిన చర్య అని అన్నారు.అక్రమాలు చేస్తాం ఎదురొస్తే దాడి చేస్తాం అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని త్వరలోనే బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

## విద్యుత్ అధికారుల తీరు పై ఫిర్యాదుల వెల్లువ...!

- వినియోగదారుల పరిష్కారం వేదిక కు స్పందన కరువు.
- ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారం ఇవ్వటం లేదని ఆవేదన
- ప్రతీ దరఖాస్తు ను పరిష్కరించేందుకు పరిష్కార వేదిక ఏర్పాటు.
- వరంగల్ టీజీఎన్పీడీసీఎల్ చైర్ పర్సన్ జీ.నాగప్రసాద్.



**నేలకొండపల్లి, జూలై 23 ప్రజా జ్యోతి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోరకు చేపట్టిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కు స్పందన కరువైంది. మండలం లోని రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వరపురం లో గురువారం రైతు వేదిక వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. కూసుమంచి, పాలేరు, రాజేశ్వరపురం, నేలకొండపల్లి, బచ్చోడు సబ్స్టేషన్ పరిధిలోని –వినియోగదారుల కోసం నిర్వహించిన వేదిక కు నామామాత్రం గా . హజరయ్యారు. కేవలం 14 మంది మాత్రమే సమస్యలపై పిర్యాదులు.చేశారు. కాగా విద్యుత్ అధికారులు తీరు పై ఫిర్యాదులు అందించారు. నిబంధనలు ఉల్లంఘించి కనెక్షన్ లు ఇస్తున్నారని...తమ భూమి పేరు న వేరే రైతు కు కనెక్షన్ ఇచ్చారని... పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని దండా రాజశేఖర్ అనే వినియోగదారుడు ఫిర్యాదు చేశారు. ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగినా ఇవ్వటం లేదని..సమాచార హక్కు చట్టం ను అపహస్యం చేస్తున్నారని ఆరోపించారు. అత్యవసర సమయంలో కూడ ఏ అధికారి కూడ ఫోన్ లు ఎత్తటం లేదని పలవురు పై ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం డీడీ తీసినానేటి వరకు కనెక్షన్ ఇవ్వలేదని రైతు పుల్లయ్య మండిపడ్డారు. రాజేశ్వరపురం, మోటాపురం సర్పంచ్ లు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ అధికారుల పై పలు ఆరోపణలు చేశారు. వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక లో అధికారులు సమస్యలు వింటూ...పరిష్కారం కోరకు సంబంధిత అధికారులను వివరణ అడిగారు.. సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ 'టీజీఎన్పీడీఎస్ఎల్ చైర్ పర్సన్ జీ.నాగప్రసాద్ మాట్లాడారు... విద్యుత్ సమస్యలను పరిష్కారం కొరకు వినియోగదారుల వద్దకు వస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు టోల్ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చునన్నారు. విద్యుత్ వినియోగదారులు పరిష్కార వేదికల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేదిక లో వచ్చిన ప్రతీ ఫిర్యాదు ను సత్వరమే పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సంస్థ సభ్యులు ఎస్.సత్యనారాయణ, ఇండిపెండెంట్ సభ్యులుయం.రామారావు, ఖమ్మం రూరల్ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడీఈ వెంకట్, ఏఈ లు జీ.రవి, నారాయణరావు, సర్పంచ్లు దండా రంగయ్య, రామారావు, రైతు ప్రతినిధులు దండా నరసింహారావు, పిట్టల వీరభద్రం, అడపాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై దాడిని ఖండించినసీపీఐ నగర కార్యదర్శి ఎస్.కే. జానిమియా

- ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలి – 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ,యువకుడికి ఓటు హక్కు కల్పించాలి
- ఈనెల 29న జరిగే సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్.కే. జానీ మియా అన్నారు. ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో వరద నరసింహారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేసే హక్కును కాలరాయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఒక్కరూ కూడా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడంలో వెనుకబడకూడదని సూచించారు. కొత్త ఓటర్లు నమోదు అయ్యేంత వరకు పార్టీ శ్రేణులు & BLO ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని, యువత తమ భవిష్యత్తును నిర్ణయించే ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రతి యువకుడు, యువతి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు.అలాగే,ఈనెల 29వ తేదీన ఒక్కరోజు మాత్రమే నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ఉద్యమాల చరిత్ర, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకునేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నగరంలోని అన్ని శాఖల నాయకులు,కార్యకర్తలు,యువజనులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ తీర్మానం చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, యువత హక్కుల సాధన, ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం చేయడం, పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను ఘనంగా నిర్వహించడం కోసం సమష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిజీ క్లైమేట్ ,మహమ్మద్ సలాం, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ,పగడాల మల్లేష్, మేకల శ్రీనివాస్, తాటి నిర్మల ,బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీజేఏ ముందుండాలి

- తుంబూరి దయాకర్ రెడ్డి
- ఖమ్మంలో ఘనంగా తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ ( టీజేఏ ) వార్షికోత్సవ వేడుకలు
- పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్
- పలు చోట్ల పండ్ల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ ( టీజేఏ ) ఎల్లప్పుడూ ముందుండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం లో టి జే ఎ జిల్లా అధ్యక్షులు 'జి.నాగాస్వామి ఆధ్యర్యంలో టీజేఏ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడు తూ సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు జర్నలిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ప్రజాస్వామ్యంలో నాల్గో స్తంభమైన మీడియా రంగానికి, అందులో పనిచేసే జర్నలిస్టులకు ప్ర భుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఏ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. వివిధ ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు

### ››› ఎస్బీఐ కాలేజీలో కేక్ కటింగ్:

నగరంలోని ఎస్బీఐ కాలేజీలో టీజేఏ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. కాలేజీ చైర్మన్ ఆర్.జె.సి. కృష్ణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమక్షంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులుగా జర్నలిస్టులు నిలుస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ,వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం టీజేఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో సంఘం మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టీజేఏ నాయకులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించి వారికి పండ్లు అందించడం అభినందనీయమని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి.

### ››› వృద్ధాశ్రమంలో ప్రేమ పూర్వక సేవలు:

పాండురంగాపురంలోని జీసస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమవాసుల మధ్య వార్షికోత్సవాన్ని జరుపుకోవడం, క్షేమాన్ని పంచుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షుడు అక్రిడేషన్ కమిటీ మెంబర్ జి నాగస్వామి టీజేఏ జిల్లా నాయకులు మతి రామకృష్ణ( విజయ క్రాంతి) సాయంకాలం రాంబాబు మణికుమార్ సయ్యద్ ఖాసిం ( అక్షిత దినపత్రిక ) వాసం రాజేంద్రప్రసాద్( క్రైమ్ మిర్రర్) తాళ్లపల్లి అశోక్ ( యువ గళం) సంపత్ (సంచలన వార్త) దోమల కిరణ్, చిన్ని, పగిడిపల్లి రవి కిరణ్, బోడబట్ల సతీష్, గంజి బ్రహ్మం,పామర్తి నాగేశ్వరరావు, మల్లె బోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాల్లో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ ( టీజేఏ ) జిల్లా, నగర నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్లు మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు పడాలి

- ఆగస్టు 3తో ముగియనున్న ప్రత్యేక ఓటరు జాబితా
- బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండ



**బోనకల్,జూలై 23(ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామ ప్రజలందరూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో తమ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు పడాలని, ఓటర్ జాబితా వివరాల నమోదు ప్రక్రియను గడువులోపు పూర్తి చేసుకోవాలని బోనకల్ గ్రామ ఉప సర్పంచ్ బానోత్ కొండ అన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ... వివరాల నమోదు ప్రక్రియ ఆగస్టు 3వ తేదీతో ముగియనున్నందున, ఇప్పటివరకు తమ వివరాల నమోదు పత్రాలను సమర్పించని అర్హులైన ఓటర్లు వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి వాటిని పూర్తి చేసి సమర్పించాలని కోరారు. ఉపాధి, ఉద్యోగం, వ్యాపారం లేదా ఇతర కారణాల వల్ల హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలు లేదా గ్రామాల్లో నివసిస్తున్న బోనకల్ గ్రామానికి చెందిన వారు ఈ విషయాన్ని తప్పకుండా గమనించాలని సూచించారు. విలువైన ఓటు హక్కును కాపాడుకోవాలంటే గడువు ముగిసేలోపు తప్పనిసరిగా వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామానికి చెందిన ఇతరులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం

- ఎంఈఓ జయరాజు.



**కారేపల్లి, జూలై 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలల లో పనిచేయుచున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు శిక్షణ తరగతులను గురువారం ఎంఈఓ మండల విద్యాశాఖ అధికారి డీజే రాజు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 23.07.2026 నుండి 29.7.2026 బుధవారం వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగును. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లీడర్షిప్ ప్రోగ్రాం ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రో ట్రాన్స్ఫర్ మెటీవ్ స్కూల్ ప్రాక్టీసెస్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఎల్ లక్ష్మణ్ ఎండి జాకీర్ బాబా బి శ్రీనివాసరావు బి వీరన్న శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

# జగన్నాథపురంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న



**చింతకాని జులై 23 ప్రజాజ్యోతి :** జగన్నాథపురం గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్ ) ప్రక్రియను గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ప్రక్రియ గురించి వివరాలు తెలుసుకొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన వివరాలను సమర్పించి ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని గ్రా మ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జగన్నాథపురం బి ఎల్ వో చా మర్తి కృష్ణమాచారి,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, మేట్టల కృష్ణ, గ్రామ ప్రజలు కోలేటి రవి, కేతబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

- బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ

**బోనకల్, జులై 23 (ప్రజా జ్యోతి ):** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉండే పంటల సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ సూచించారు. గ్రామంలో నిర్వహించిన ఎల్ఎన్వో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు పరిస్థితులను అంచనా వేసుకుని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు తమ పొలాల్లో వ్యవసాయ నీటి నిల్వ గుంటలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతి వనరులను కాపాడేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, వ్యవసాయ శాఖ అధికారి బంధం రజిత, మంచినీటి శాఖ అధికారి పవన్ కుమార్, నీటిపారుదల శాఖ అధికారి ఏడుకొండలు, ఈజీఎస్ ఏపిఓ బసవోజు కృష్ణకుమారి, విద్యుత్ శాఖ లైన్‌మన్ సీతయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్‌రావు, గ్రామ శాఖ కార్యదర్శి తెల్లూరి రమేష్, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# వర్షాభావ పరిస్థితులపై గ్రామసభ

- సర్పంచ్ దండు ప్రవీణ్.



**కారేపల్లి, జూలై 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలోని రైతు వేదికలో వర్షాభావ పరిస్థితులపై గురువారం గ్రామ సభను సర్పంచ్ దండు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో ఎల్ నినో ప్రభావం గురించి విస్తృతంగా చర్చించి, భవిష్యత్తులో సంభవించే వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, వాటి ప్రభావాల నేపథ్యంలో రైతులు, గ్రామ ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి చర్చించారు.అలాగే ఇంకుడు గుంతలు, నీటి కుంటలు (ఫార్మ్ పాండ్స్ ), వర్షపు నీటి సంరక్షణ పనులు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవడం, నీటి వనరులను సంరక్షించడం, వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటులో ఉంచుకోవడం వంటి అంశాలపై రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా గ్రామ ప్రజా సమస్యలు, ఉపాధి హామీ పనులు, రైతుల సమస్యలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టే విధివిధానాలను చ ర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్యా కృష్ణవేణి , ఉప స ర్పంచ్ ఎట్టి సంధ్య రాణి , మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్, వి ద్యుత్ ఏఈ శ్రీశైలం, వెటర్నరీ డాక్టర్, హార్టికల్చర్ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డ్ సభ్యులు, మేట్ అజ్మీరా సురేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడుకు మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ప్రారంభం

- ఎట్టకేలకు తీరిన ప్రయాణికుల చిరకాల వాంఛ




**కారేపల్లి, జూలై 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గాదెపాడుకు ఖమ్మం నుండి గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ అదనపు బస్ ట్రిప్ ప్రారంభమైంది. దీంతో ఎట్టకేలకు ఈ ప్రాంత ప్రయాణికుల చిరకాల వాంఛ నెరవేరినట్టయింది. దీంతో ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఖమ్మం నుండి గాదెపాడు (వయా ఉట్కూరు ఎర్రబోడు)కు ఇప్పటివరకు ఉదయం ,రాత్రి మాత్రమే బస్సు సౌకర్యం ఉండేది. అయితే ఉదయం బస్సు కు ఖమ్మం వెళ్ళినవారు తమ పనులు ముగించుకొని రావాలంటే రాత్రి బస్సే శరణ్యం అయ్యేది. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులకు గాదెపాడుకు బస్సును మరో ట్రిప్పు నడిపించాలని ఇటీవల ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. గాదెపాడుకు చెందిన సామాజిక కార్యకర్త వేముల రామమూర్తి సైతం బస్సు కోసం తన వంతు కృషి చేశారు. అందరి విన్నపాలు, ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం డిపో మేనేజర్ గురువారం నుండి గాదెపాడుకు మధ్యాహ్నం అదనపు ట్రిప్పును ప్రారంభించారు. ఈ బస్సు మధ్యాహ్నం ఒంటిగంటకు ఖమ్మం నుండి బయలుదేరి, రెండున్నర గంటలకు గాదెపాడు చేరుకుంటుందని, తిరిగి గాదెపాడు నుండి బయలుదేరి నాలుగు గంటలకు ఖమ్మం చేరుకుంటుందని డి ఎం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం, మధ్యాహ్నం మరో బస్సు ట్రిప్పు కోసం విశేషంగా కృషి చేశామని, ఈ ప్రాంత ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయండి కూసంపూడి మహేష్



**సత్తుపల్లి జూలై 23 (ప్రజాజ్యోతి)** టి.ఆర్.ఎస్ మాజీ మంత్రి, యువ నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని సత్తుపల్లి కిరాణా మర్చంట్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9:30 గంటల నిమిషాలకు మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేయనున్నట్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ తెలిపారు. అందరూ ఈ కార్యక్రమాన్ని పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

# కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు

- మెగా రక్తదాన శిబిరం ను విజయవంతం చేయండి
- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్



**నేలకొండపల్లి, జులై 23 ప్రజా జ్యోతి :** కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ హస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. కె.రాజశేఖర్.గౌడ్ పేర్కోన్నారు. మండల కేంద్రం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. రోగుల వద్దకు వెళ్లి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశం ను నిర్వహించారు. వారికి వివిధ అంశాల పై పలు సూచనలు చేశారు.హస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చల కూరి నాగరాజు, యువజన రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతులఅంజని, సోమనబోయిన సాయినవీన్, కడియాల నరేష్ లు ఆయన ను కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఈ నెల 28 న నేలకొండపల్లి లో నిర్వహించనున్న రక్తదాన శిభిరం ను విజయ వంతం చేయాలని కోరారు. శిభిరం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.మంగళ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో పట్ల రైతులకు అవగాహన

- పెసర కంది జొన్న సజ్జ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సర్పంచ్ వీరబాబు



**చింతకాని, జూలై 23 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏల్ నినో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి కార్తీక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏల్ నినో ప్రభావం కారణంగా జూలై,ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.దీంతో భూగర్భ జలాల మట్టం తగ్గిపోయే ప్రమాదం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బోరు నీటిపై ఆధారపడే వరి పంటతో పాటు చెరువుల కింద ఉన్న పొలాల్లో కూడా వరి సాగు చేయవద్దని రైతులకు సూచించారు.అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పెసర,మినుము, కంది, జొన్న,సజ్జ,మొక్కజొన్న వంటి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేస్తే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో బండి రామారావు,బండి యాకోబు, గోదా ప్రసాదు, గోదా రాధమ్మ, గోదా శీను,చింతల రామారావు, మడిపల్లి మంగరావు,రైతులు, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు జూలై 27న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని కొణిజెర్ల మండల కేంద్రం శ్రీ వైష్ణవి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు,పెన్షనర్లకు వివిధ సేవలు,అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గంజాయి, మత్తు పదార్థాలపై డాగ్ స్క్వాడ్‌తో మధిరలో ముమ్మర తనిఖీలు

- గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు టౌన్ సీఐ డి.రమేష్



**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి శ్రీ సారంగపాణి ఆధ్వర్యంలో మధిర టౌన్ సీఐ డి.రమేష్, ఎస్ఐలు కిషోర్ కుమార్, నవిత, మరియు మధిర టౌన్ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, స్థానిక హోటళ్ళు, పాఠశాలల, కళాశాలల ఆవరణలో ఉన్నటువంటి పాన్ షాప్ లో చాయ్ కొట్లు, కొరియర్ సర్వీస్ స్టాక్ పాయింట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్కార్ట్, తదితర ప్రాంతాలలో ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సీఐ డి.రమేష్ మాట్లాడుతూ మధిర పరిధిలో గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేసినా, అమ్మకాలు జరిపినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణం లో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీల్లో ఖమ్మం నుంచి వచ్చిన స్పెషల్ నార్కోటిక్ డాగ్ 'పింకీ', డాగ్ హ్యాండ్లర్ రవి బృందంతో పాటు, మధిర టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.గంజాయి మత్తు పదార్థాల రవాణా, విక్రయం,వినియోగ సమాచారం తెలిసినచో వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లకి ఫోన్ చేయగలరు. 8712659160

## విద్యా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరావు
- నీట్ అవకతవకలపై మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన
- కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన నాయకులు

**బోనకల్, జూలై 23 (ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. కర్నాటి ఆధ్వర్యంలో నీట్ పరీక్ష అవకతవకలు, 9 విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ బోనకల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం, ఖమ్మం బస్టాండ్ సెంటర్ ల వద్ద గురువారం ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ... నీట్ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే భర్తరఫ్



చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువతపై పోలీసుల దమన కాండను వ్యతిరేకిస్తూ ప్రధాని నివాసం వద్ద నిరసన వ్యక్తం చేపట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించిన నాయకులు విద్యా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# 22 గ్రాముల గంజాయి పట్టివేత అదుపులో ఇద్దరు నిందితులు

- **ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో గంజాయి తో పట్టుబడిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకునట్లు ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో గురువారం ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ పరిధిలో గల పుచ్చకాయల కృష్ణయ్య వెంచర్ సమీప ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారని, వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.అనంతరం విచారించి,తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు.అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వివరాలు బాసెట్టి పవన్ కుమార్,వయస్సు 26 సంవత్సరాలు, నివాసం శ్రీనివాస్‌నగర్, ఖమ్మం.దేవత్ అరవింద్, వయస్సు 23 సంవత్సరాలు, నివాసం, జహీరాపుర తండా, ఖమ్మం.నిందితుల వద్ద నుంచి పోలీసులు మొత్తం 22 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, గంజాయి రవాణాకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న హీరో మాస్ట్రో ఎడ్జ్ స్కూటీ, రిజిస్ట్రేషన్ నంబర్ TS 04 FD 3200ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు తమ వద్ద లభించిన గంజాయిని బండి ప్రవీణ్ అనే వ్యక్తి నుంచి తీసుకున్నట్లు వెల్లడించినట్లు తెలిసింది.గంజాయి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి ప్రవీణ్ ప్రస్తుతం పరారీలో ఉండగా, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించి నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి సరఫరా చేయబడింది, నిందితులు ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉన్నారు, గతంలో మరెవరికైనా గంజాయి విక్రయించారా, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరైనా ప్రమేయం ఉందా అనే కోణాల్లో పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లలోని కాల్ డేటా,పరిచయాలు,సందేశాలు ఆర్థిక లావాదేవీలు,ఇతర డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తూ గంజాయి సరఫరా వ్యవస్థకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు.ఖమ్మం నగరంలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా,నిల్వ,విక్రయాలు,కొనుగోలు,వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు.మాదకద్రవ్యాల సరఫరా లేదా వినియోగంలో ఎవరు పాల్గొన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిసై తమ ఆరోగ్యం, విద్య, ఉద్యోగం మరియు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహాలు మరియు రోజువారీ కార్యకలాపాలను గమనించాలని విజ్ఞప్తి చేశారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100,112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఖమ్మం పోలీసులు తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతకు జూలై 25న జాబ్ మేళా

- **జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 25న శనివారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా ద్వారా ఖమ్మం,హైదరాబాద్ ప్రాంతాల్లోని ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు. భారత్ హ్యుందాయ్, వరుణ్ మోటార్స్, అపోలో ఫార్మసీ సంస్థలు జాబ్ మేళాలో పాల్గొని వివిధ విభాగాల్లో అభ్యర్థులను నియమించనున్నట్లు పేర్కొన్నారు.భారత్ హ్యుందాయ్ లో సర్వీస్ అడ్వైజర్లు, ఫైనాన్స్ కోఆర్డినేటర్లు, టెక్నీషియన్లు, టెలీ కాలర్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే వరుణ్ మోటార్స్ లో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్, రిలేషన్‌షిప్ మేనేజర్లు, బాడీ అడ్వైజర్లు, డెంటర్లు, టెక్నీషియన్ల పోస్టులకు నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులకు డిగ్రీ, డిప్లొమా, ఐ టి ఐ అర్హత గలవారు అరుగ్లులని, ఎంపికైన వారికి 12 వేల నుండి 20 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు.అపోలో ఫార్మసీ,హైదరాబాద్ లో ఫార్మసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్ల కోసం 50 ఖాళీలు ఉన్నాయని, డి.ఫార్మసీ లేదా బి.ఫార్మసీ అర్హత కలిగిన 19 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.20 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు వెల్లడించారు.అర్హత, ఆసక్తి గల ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో జూలై 25న నిర్వహించే జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కోరారు.జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7036902902, 8247656356 నంబర్లనందు సంప్రదించాలని సూచించారు.

# కూసుమంచి స్కూల్@ 300 అడ్మిషన్లు

- **పీఎం శ్రీ కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది కొత్తగా 300 అడ్మిషన్లు**
- **మొత్తం 800 చేరిన విద్యార్థుల సంఖ్య**
- **కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు**
- **మెరుగైన సౌకర్యాలు**
- **ఉత్తమ బోధనతో పెరిగిన అడ్మిషన్లు**
- **సత్ఫలితాలిచ్చిన బడిబాట**





**పాలేరు ఆర్. సీ జూలై23 ప్రజా జ్యోతి** పచ్చని చెట్ల మధ్య విశాలమైన ప్రాంగణం. డిజిటల్ స్క్రీన్లు, సౌకర్యవంతమైన తరగతి గదులు. వీటితో పాటు విశాలమైన ఆట స్థలం, నోరూరించే మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్ సౌకర్యం. అన్నింటికీ మించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం. ఇవన్నీ కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలోని సదుపాయాలు కావు. ఇవ్వన్ని కూసుమంచి ఉన్నత పాఠశాలలో సౌకర్యాలే. వీటికి ఆకర్షితులై విద్యార్థుల తల్లిదండ్రులు సర్కారు బడివైపు అడుగులు వేశారు. అందుకు నిదర్శనమే కూసుమంచి ఉన్నత పాఠశాల. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతూ మూతపడే స్థితికి చేరుకుంటుండగా అందుకు భిన్నంగా పీఎం శ్రీ కూసుమంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ ఏడాది కొత్తగా గురువారం నాటికి 300 అడ్మిషన్లు అయ్యాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మాట్లాడుతూఆధునిక సదుపాయాలు, మెరుగైన మౌలిక వసతులు, సాంకేతికత ఆధారిత బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందుతున్న మెరుగైన వసతులు, ఇంగ్లీష్ మీడియం బోధన, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల జోరు కొనసాగుతోందన్నారు. ప్రైవేట్ బడుల నుంచి టీసీలు తీసుకుని మరీ విద్యార్థులు సర్కారు బడుల బాట పడుతున్నారన్నారు. ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుంచి 120 మంది వచ్చారన్నారు. పిల్లలకు కేవలం పాఠ్యాంశాలే కాదు ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం పెంచే విధంగా బోధన కొనసాగుతుండటం తల్లిదండ్రులను ఆకర్షిస్తోందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ బడీడు పిల్లలనుపాఠశాలలోచేర్పించారన్నారు.పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరగడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, అలాగే తమ పిల్లలను చేర్పించి నిరంతరం సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మర్లపాడులో బీజేపీ హెల్ప్ డెస్క్ ఎస్ఐఆర్ సమగ్ర అవగాహన

- **కాంగ్రెస్ అరాచక చరిత్ర, విదేశీ కుట్రలు మరియు ఫీజు బకాయిలపై నిలదీత**



**వేంసూరు జులై 23 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లాపార్టీ ఆదేశాల మేరకు మర్లపాడులో వేంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో ఎస్ఐఆర్ (SIR) పై ప్రత్యేక హెల్ప్ డెస్క్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగే సాధారణ ప్రక్రియ మాత్రమేనని, ప్రతిపక్షాల అపోహలను ప్రజలు నమ్మవద్దని, అక్రమ వలసదారులు, చనిపోయినవారు, రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నవారి పేర్లు మాత్రమే నిబంధనలకు అనుగుణంగా తొలగిస్తారని, నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం హైడ్రోజన్ రైళ్లు, బ్రహ్మోస్ క్షిపణుల తయారీతో ప్రపంచ దేశాలతో పోటీపడుతూ అగ్రగామిగా దూసుకుపోతుంటే, దానిని ఓర్వలేక బంగ్లాదేశ్, నేపాల్ తరహాలో అల్లర్లు సృష్టించి దేశాన్ని అస్థిరపరచాలని విదేశీ శక్తులు పన్నుతున్న కుట్రలకు, తాయిలాలకు అలవాటుపడిన ప్రతిపక్షాలు వంతపాడటం దారుణమన్నారు. 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించి, అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి, బోఫోర్స్, 2జి, బొగ్గు కుంభకోణం, గడ్డి స్కామ్‌లతో పాటు ఎన్నో పేపర్ లీకేజీలకు కేంద్రబిందువైన కాంగ్రెస్ పార్టీ, నేడు ఆరాచక శక్తులతో చేతులు కలపడంలో ఆశ్చర్యం లేదని , నీట్ పరీక్ష విషయంలో కేంద్రం వెంటనే పునఃపరీక్ష నిర్వహించి చిత్తశుద్ధి చాటుకుంటే, విద్యార్థుల ప్రయోజనాలను విస్మరించి చెల్లించాల్సిన రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎగ్గొట్టిన రాష్ట్ర ప్రభుత్వం, అదే విద్యార్థుల చదువులను పక్కనపెట్టించివారిని నిరసన ర్యాలీలకు తీసుకు రావటం దుర్మార్గమని, వారి భవిష్యత్తు పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 8000 కోట్ల బకాయిలు చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వచ్చిన బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూములను తాయిలాలకోసం ఆంధ్ర వారికి దొడ్డిదారిన కట్టబెట్టే అక్రమ కేటాయింపులను తక్షణమే రద్దు చేసి, స్థానిక రైతుల పంటల ఆధారిత పరిశ్రమలకు, యువత ఉపాధికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యామవరపు అప్పారావు, బండి వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

- **జిల్లా వ్యవసాయ అధికారి . పుల్లయ్య**



**పాలేరు ఆర్. సీ జూలై23 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూప్రస్తుతం మండలంలో 56% నోటు వర్షపాతం ఏర్పడిందని ,ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు వర్షాల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ కాలవ్యవధిలో పండే మరియు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన పెసర, కంది , జొన్న, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా, వ్యవసాయ భూముల్లో ఫార్మ్ పాండ్లు (వ్యవసాయ నీటి కుంటలు) నిర్మించుకోవడం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. భూగర్భ జలాల పెరుగుదలకు, నీటి సంరక్షణకు, పంటల స్థిర దిగుబడులకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ సైదులు , మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ రైతులుతదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో కు ముందస్తు కార్యాచరణ

- గ్రామసభల్లో కీలక నిర్ణయాలు



**కల్లూరు, జూలై 23: ప్రజా జ్యోతి** ఎల్ నినో ప్రభావం సంభవించే వర్షాభావ పరిస్థితులు వాటిని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ కార్యచరణ పై కల్లూరు మండలం లోని ముగ్గు వెంకటాపురం మరియు పేరువంచ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. రైతులు గ్రామ ప్రజలకు వ్యవసాయ రంగం పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయం పశుసంవర్ధక విద్యుత్ నీటిపారుదల తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాభావ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేలా కార్యచరణ చేపట్టాలని గ్రామసభలో తీర్మానించారు. రైతులు పంటల ఎంపిక నీటి వినియోగంలో మితవ్యయం పశువులకు మేత తాగునీటి ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బేబీ స్వరాజ్యం లక్ష్మి , కీసర నిర్మల మోహన్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ సురేష్ బాబు, వెటర్నరీ వైద్య అధికారి, ఏఈ (ఐబీ) ఏ ఈ ఓ ట్రాన్స్ కో ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడికి జైలు శిక్ష రూ.30 వేల జరిమాన.



**కారేపల్లి, జూలై 23, ప్రజాజ్యోతి:** తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కిన నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షను విధిస్తూ ఖమ్మం థర్డ్ జేఎఫ్ సీఎం అడిషనల్ కోర్టు జడ్జి తీర్పునిచ్చారు. చోరీ కేసులో నిందితుడు ఎండి. అబ్దుల్ మతీన్ కు మూడు ఏళ్ల జైలు శిక్ష 30 వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఖమ్మం కోర్టు జడ్జి అరవ ప్రవీణ్ గురువారం తీర్పునిచ్చారు. కారేపల్లి ఎస్ఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లో ఏప్రిల్ నెలలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగిన విషయంపై కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. దొంగతనానికి పాల్పడిన అబ్దుల్ మతీన్ ను అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును రికవరీ చేసి కేవలం రెండు నెలల్లోనే ఎస్ఐ గోపి చార్జ్ షీట్ వేయగా కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు ప్రాసిక్యూషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయించారు.

## ఎక్సైజ్ సీఐ రమేష్ కు అదనపు బాధ్యతలు తొలిగింపు



**నేలకొండపల్లి, జులై 23 ప్రజా జ్యోతి :** స్థానిక ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ కు ఉన్న అదనపు బాధ్యతలను తొలిగించారు. ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ గా ఉన్న రమేష్ కు నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ గా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. గత పది నెలలు గా నేలకొండపల్లి ఇంచార్జ్ సీఐ గా విధులు నిర్వహించారు. నేలకొండపల్లి సీఐ గా రిలీవ్ అయ్యి...యధాస్థానం కు వెళ్లాలని ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాలు అందాయి. స్థానిక పోలీసే స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న టి.లత కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఆమే ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం పై ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి ని వివరణ కోరగా... ఇంచార్జ్ గా రిలీవ్ చేయాలని కమీషనర్ నుంచి ఆదేశాలు అందాయని పేర్కొన్నారు. పది నెలలకే ఆకస్మికంగా ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించటం చర్చంశనీయంగా మారింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సేవా పథకం అందుకున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ అమీర్ అలీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ అమీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వం అందించే సేవా పథకం పురస్కారం ఖమ్మం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.వ్యవసాయ కుటుంబంలో జన్మించిన అమీర్ అలీ చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని, తండ్రికి తోడ్పడుతూ డిగ్రీ విద్యను పూర్తి చేశారు. అనంతరం 1984లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.42 సంవత్సరాల పాటు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించిన ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కోర్టు రైటర్,సీసీఎస్, ట్రాఫిక్ తదితర కీలక విభాగాల్లో సేవలందించారు. తన కృషి, అంకితభావంతో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటూ అంచెలంచెలుగా ఎదిగి ఎస్ఐగా పదోన్నతి పొందారు. పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకం పురస్కారానికి ఎంపిక చేయగా, ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆ పురస్కారాన్ని అందజేసి అమీర్ అలీ సేవలను కొనియాడారు.జిల్లా పోలీస్ అధికారులు, తోటి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది అమీర్ అలీని ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

- నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి
- విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ హేయమైన చర్య
- సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్



**నేలకొండపల్లి, జూలై 23 ప్రజా జ్యోతి :** దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న నీట్ (NEET) పరీక్ష అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ నేలకొండపల్లి మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షలో అక్రమాలకు, పేపర్ లీకేజీలకు పాల్పడిన దోషులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్ అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని ఖండిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణచివేసే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. విద్యార్థులపై జరిగిన నిర్బంధ అమానుష చర్యలకు గాను ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, పరీక్షల నిర్వహణ తీరులోనూ, విద్యావ్యవస్థలోనూ తక్షణమే సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని కోరారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై బలప్రయోగానికి దిగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులను చర్చల పేరుతో పిలిచి నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా వారితో చర్చించి న్యాయమైన పరిష్కారం చూపాలని, వారి డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మారిశెట్టి వేంకటేశ్వరరావు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.


## విజిలెన్స్ అధికారుల తనీఖీలలో బయటపడ్డ అక్రమాలు

- మిల్లు యాజమాని కిరణ్ అరెస్ట్...రిమాండ్.

**నేలకొండపల్లి, జూలై 23 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం లోని అరుణచలం రైస్ మిల్లులో రాష్ట్ర విజిలెన్స్ అధికారులు చేపట్టిన తనీఖీలలో అక్రమాలు బయటపడ్డాయి. ఈ మేరకు మిల్లు యాజమాని కిరణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని రాజేశ్వరపురం రైస్ మిల్లులో బుధవారం రాష్ట్ర విజిలెన్స్ అధికారుల బృందం ఉదయం నుంచి రాత్రి వరకు సోదాలు చేపట్టారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు విజిలెన్స్ డీఎస్పీ ఆధ్వర్యంలో విస్తృతంగా తనీఖీలు చేపట్టారు. తొలుత రైస్ మిల్లు కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రికార్డుల ప్రకారం ధాన్యం స్టాక్ ఉందా లేదా అని క్షేత్ర స్థాయిలో తనీఖీ చేశారు. మిల్లుకు చెందిన "స్టాక్ లాట్లను లెక్కించారు. సీఎంఆర్ విషయం లో అరుణచలం రైస్ మిల్లు పై వచ్చిన పలు ఆరోపణల నేపథ్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పెద్ద ఎత్తున తేడాలు ఉన్నట్లు గుర్తించారు. అందులో భాగంగానే విజిలెన్స్ అధికారులు విస్రుతంగా తనీఖీలు చేశారు. రాత్రి 10 గంటల తరువాత విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు నేలకొండపల్లి పోలీసులు మిల్లు యాజమాని కిరణ్ ను అదుపులోకి తీసుకున్నారు. గురువారం కేసు నమోదు చేశారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో వైద్య పరీక్షల అనంతరం రిమాండ్ కు పంపారు.

## సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యల పరిష్కరించండి

- ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి జూలై23(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యల గురించి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. సురేష్‌నారాయణ్ ఈరోజు కిష్టారం గ్రామంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ని కలిసి, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల కొరత, నర్సింగ్ సిబ్బంది అవసరం, పారిశుధ్య కార్మికుల నియామకం, అత్యవసర వైద్య పరికరాల కొనుగోలు తదితర అంశాలను ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు.సత్తుపల్లి ఎమ్మెల్యే నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఈ వినతిపత్రాన్ని అందజేసి, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పన, వైద్య పరికరాల సమీకరణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.